


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 162 | బుధవారం 23 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 162 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 WEDNESDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00

## ఉప రాష్ట్రపతిగా కూటమి కింగ్?




అమరావతి: ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్ సోమవారం సాయంత్రం తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖ పంపించారు. తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడానికి, వైద్యుల సలహా మేరకు రాజీనామా చేస్తున్నట్లు ఈ లేఖలో తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఏ) ప్రకారం వెంటనే తన రాజీనామా అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ధన్ ఖర్ రాజీనామాతో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నికకు మార్గం సుగమమైంది. 74 సంవత్సరాల ధన్‌ఖర్ 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలం 2027 వరకు ఉంది.రాజ్యసభ ఛైర్మన్ కూడా అయిన ధన్‌ఖర్.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉపరాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజీలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మెజారిటీ ఉంది. ఆ పార్టీ ప్రతిపాదించే నాయకుడు ఉప రాష్ట్రపతి పదవికి ఎంపిక కావడం ఖాయంగా కనిపిస్తోంది.ఈ పరిస్థితుల మధ్య కొత్త ఉప రాష్ట్రపతి ఎవరు అవుతారనే చర్చ ఊపందుకుంటోంది. అదే సమయంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తెరపైకి వచ్చింది. ఆయనను తదుపరి ఉప రాష్ట్రపతిగా నియమించాలనే డిమాండ్లు ఊపందుకుంటోన్నాయి.. ప్రత్యేకించి బిహార్ రాజకీయాల్లో.నితీష్ కుమార్ గత 20 సంవత్సరాలుగా రాజకీయ అనుభవం కలిగి ఉండటం, కేంద్ర, రాష్ట్ర రాజకీయాలలో ఆయన పాత్రను పరిగణనలోకి తీసుకుని నితీష్ కుమార్ పేరును బీజేపీ ఎమ్మెల్యే హరి భూషణ్ ఠాకూర్ బచౌల్ ప్రతిపాదించారు. ఈ పదవికి నితీష్ కుమార్ అన్ని విధాలా సమర్థుడని అన్నారు.నితీష్ కుమార్‌ను ఉపరాష్ట్రపతిగా చేయాలనే డిమాండ్‌ను ఆయన సొంత పార్టీ జనతాదళ్ (యునైటెడ్) కాకుండా బీజేపీ లేవనెత్తడం ఇక్కడ గమనించాల్సిన విషయం. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న ప్రస్తుత తరుణంలో కుర్మీ సామాజిక వర్గానికి చెందిన నితీష్ కుమార్ ను ఉప రాష్ట్రపతిని చేస్తే బీసీ ఓటు బ్యాంక్ చెక్కు చెదరదని బిహార్ బీజేపీ చెబుతోంది. సుదీర్ఘకాలంగా ముఖ్యమ ంత్రిగా ఉంటూ వస్తోన్న నితీష్ కుమార్ ను ఈ ఎన్నికల్లో ఓడించాలంటూ జేడీయూ- కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు ఓటర్లకు పిలుపునిస్తోన్నాయి.

నితీష్ కుమార్ వయస్సును ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పిస్తోన్నాయి. ఆయన పనితీరుపై సైతం ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. బిహార్ పీఠంపై వేరొకరికి అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ విషయాన్ని ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ పలుమార్లు మీడియా సమావేశాల్లో ప్రస్తావించారు. ఈ పరిణామాల మధ్య నితీష్ కుమార్ ను ఉప రాష్ట్రపతిని చేయాలనే డిమాండ్ ఊపందుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నితీష్ కుమార్ గత 20 ఏళ్లుగా బీహార్‌కు సేవ చేస్తున్నారని, రాజకీయాల్లో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉందని హరిభూషణ్ ఠాకూర్ అన్నారు.

## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..? కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ : శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాల ఒటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీంకోర్టు )లో విచారణ జరిగింది.దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈసందర్భంగా వ్యాఖ్యానించింది .శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడివున్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని, సుప్రీంకోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజే యవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

## లిక్కర్ స్కామ్‌పై ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి: యనమల



అమరావతి: లిక్కర్ స్కామ్‌లో జగన్ రెడ్డికి 90శాతం వాటా అందిందని సిట్ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న తర్వాత కూడా ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు నిలదీశారు.మొత్తం స్కామ్ రూ.3,500 కోట్లుగా సిట్ చెప్పాక .. జగన్ నోరు విప్పి ప్రజలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను పీడించి అవినీతి డబ్బు సంపాదించారని విమర్శించారు. ఇంత అవినీతికి పాల్పడిన జగన్ ప్రజలదగ్గరకు వెళ్లి ఎలా ముఖం చూపిస్తారన్నారు. ఇంత సొమ్ము ఎక్కడ దాచారో చెప్పాలని యనమల ప్రశ్నించారు.

## కడప రెడ్డెమ్మకు చంద్రబాబు మార్క్ షాక్!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీ నేతలకు ఇప్పటికే అనేక మార్లు హెచ్చరికలు జారీ చేసిన చంద్రబాబు గీత దాటిన వారి పైన చర్యలు తీసుకోవడానికి వెనకాడడం లేదు. తాజాగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఊహించని షాక్ ఇచ్చింది. ఆమె ముఖ్య అనుచరులలో ఒకరిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.ఈ విషయాన్ని పార్టీ వర్గాలు నేడు వెల్లడించాయి. ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి ముఖ్య అనుచరుడు పైన చర్య తీసుకున్నట్టు తెలుస్తోంది. మాధవి రెడ్డి పేరు చెప్పి తిరుమలేష్ అనే వ్యక్తి విద్యా సంస్థల నుండి డబ్బులు వసూలు చేశాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయం పైన మంత్రి నారాయణ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఇటీవల కడపలో జరిగిన టిడిపి మహానాడు కార్యక్రమంలో కూడా తిరుమలేష్ ఎమ్మెల్యే పేరుతో వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. తిరుమలేష్ చివరకు మంత్రి నారాయణ కు చెందిన విద్యాసంస్థల నుండి కూడా డబ్బు వసూలు చేయడానికి ప్రయత్నించడంతో నారాయణ దృష్టికి వెళ్ళింది. దీంతో మంత్రి నారాయణ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో స్పందించిన టిడిపి అధిష్టానం తిరుమలేష్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసింది.ఇది ఇలా ఉంటే ఏప్రిల్ నెలలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి పిఏ పైన కూడా తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే పీఏగా పనిచేసిన వాహిద్ ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒంటరి మహిళను మోసం చేశాడని ఆరోపణలు వచ్చాయి. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒక మహిళను రెండవ పెళ్లి చేసుకున్నాడని, మరో ముగ్గురు అమ్మాయిలను మోసం చేశాడని ఆరోపణలు వచ్చాయి.ఈ విషయం పైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి వెంటనే స్పందించి వాహిద్ ను విధుల నుంచి తొలగించారు. అంతే కాదు దీనిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఇక తాజాగా ఆమె ముఖ్య అనుచరుడిపైన కూడా ఆరోపణలు రాగా టిడిపి అధిష్టానం సస్పెండ్ చేసి చర్యలకు ఉపక్రమించింది. ఎమ్మెల్యే మాధవి రెడ్డి ముఖ్య అనుచరుడిని సస్పెండ్ చేయడం ద్వారా ఎమ్మెల్యేకు కూడా టీడీపీ అధిష్టానం సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు అయింది.

## బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, భాజపా కుట్ర: కవిత



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, భాజపా కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిందన్నారు. కానీ రిజర్వేషన్లకు మతం రంగుపులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్రం ప్రభుత్వం పంపలేదని కవిత ఆరోపించారు."రాష్ట్రంలో భాజపాకు ఓట్లు రావని తెలిసే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతం పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ.. దక్షిణాదిలో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు 50 సార్లు దిల్లీ వెళ్లినా.. ఈ అంశంలో ప్రధానిపై ఒత్తిడి తేలేదు. అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్తే 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసి రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి చట్టబద్ధత కల్పించాలి" అని కవిత డిమాండ్ చేశారు.


### కొత్త పరుపు, మంచం.. దోమతెర..

## ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్లపై ముగిసిన వాదనలు




విజయవాడ: లిక్కర్ స్కామ్ కేసులో ఏ4, వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. మిథున్‌రెడ్డి పిటిషన్లపై అభ్యంతరాలుంటే చెప్పాలని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌ను కోర్టు ఆదేశించింది.నేరుగా కోర్టులో హాజరై అభ్యంతరాలు చెప్పాలని నిర్దేశించింది. దీంతో రాజమహేంద్రవరం కేంద్ర కారాగార అధికారి ఇవాళ విచారణకు హాజరయ్యారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇంటి నుంచి ఆహారం అనుమతించాలంటే అండర్ టేకింగ్ లెటర్ అవసరమని పేర్కొన్నారు. వాదనలు ముగిసిన నేపథ్యంలో మిథున్‌రెడ్డి పిటిషన్‌పై న్యాయస్థానం నిర్ణయం వెలువరించాల్సి ఉంది.అల్పాహారం సహా మూడు పూటలా ఇంటి భోజనం.. కిన్లే వాటర్ బాటిళ్లు.. కొత్త పరుపుతో కూడిన మంచం.. కొత్త దిండ్లు.. వెస్టర్న్ కమోడ్ కలిగిన ప్రత్యేక గది.. అందులో ఓ టీవీ, సేవలందించేందుకు సహాయకుడు.. దినపత్రికలు.. దోమ తెర, వాకింగ్ షూలు.. ఇవీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి, జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అడిగిన సదుపాయాలు. జైల్లో తనకు ఈ ప్రత్యేక వసతులు కల్పించాలంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితో పాటు ప్రొటీన్ పౌడర్, ఓ టేబుల్, దానిపై తెల్లకాగితాలు, పెన్ను ఏర్పాటు చేయాలని, యోగా మ్యాట్ ఇప్పించాలని కోరారు.

## మంత్రి అచ్చెన్న షాకింగ్ కామెంట్స్..!



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు పలు మ్యానిఫెస్టో హామీలు అమలు కాలేదని విపక్ష వైసీపీ ఆరోపిస్తోంది. ఇలాంటి సమయంలో ఒక్కో పథకం అమలు చేసుకుంటూ వెళ్లేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. అయితే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాత్రం ఓ కీలక పథకం విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో తాము ఇప్పటికే అన్ని హామీలు నెరవేర్చామని, ఒక్క మహిళలకు నెలకు 1500 ఇచ్చే పథకం మాత్రమే అమలు చేయాల్సి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు ఓ బహిరంగసభలో తెలిపారు. తమ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో భాగమై దీన్ని అమలు చేయాలంటే ఆంధ్రానే అమ్మేయాలంటూ వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా షాకయ్యారు. ఆ తర్వాత కోలుకుని నవ్వుల్లో మునిగిపోయారు. మహిళలకు నెలకు 1500 ఇచ్చే మహాశక్తి పథకం ఇవ్వాలంటే ఆంధ్రానే అమ్మాల్సిన అవసరం ఉందని, అంత డబ్బు అవసరం ఉందని ఏం చేయాలంటూ అచ్చెన్న ప్రశ్నించారు. దీని కోసం ఏం చేయాలనే విషయంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని అచ్చెన్న వెల్లడించారు. మిగతా పథకాలు మాత్రం పక్కాగా అమలు చేశామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ పథకంపై మాత్రం త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.మరోవైపు మహిళలకు నెలకు 1500 చొప్పున ఇచ్చే మహాశక్తి పథకం అమలుపై సీఎం చంద్రబాబు ఇప్పటికే దాదాపుగా తేల్చేశారు. ఈ పథకాన్ని పీ4 కార్యక్రమంలో కలిపేస్తున్నట్లు గతంలో ఓ సందర్భంలో వెల్లడించారు. దీంతో ఈ కీలక సూపర్ సిక్స్ హామీ పీ4లో భాగంగా అమలు చేస్తారని అందరూ ఓ నిర్ణయానికి వచ్చేశారు. కానీ ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలతో ఈ పథకం ఎలాగైనా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అన్న చర్చ మొదలైంది.

# పనుల్లో నాణ్యత ఉండాలి

- గుంటూరులో భారీ ప్రాజెక్టులు చేపట్టాం
- వర్షాకాలంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- ఇంజనీరింగ్ అధికారులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్




రాయల్ జర్నలిజం,గుంటూరు,జూలై 22,: గుంటూరు నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణాలను పర్యవేక్షించాలని చెప్పారు. పనులు ఎంత వరకు పూర్తయ్యాయి ? ఇంకా ఎంత శాతం పూర్తవ్వాలి ? ఎన్ని రోజులు సమయం తీసుకుంటుంది ? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గుంటూరు నగరంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భారీ ప్రాజెక్టులు చేపట్టామని, ఇవి గుంటూరు నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వీటి నిర్మాణంలో భాగస్వాములైన ఇంజనీరింగ్ అధికారులు బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు.

# రేషన్ షాపులో బియ్యం నిల్వలను తనిఖీ చేసిన సివిల్ డీటీ



ఉంగుటూరు, జూలై 22 :
రేషన్ షాపులో స్టాకు నిల్వ లను మంగళవారం ఉంగుటూరు సివిల్ సప్లై డిటి కె స్వర్ణదుర్గ అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జెసి దాత్రి రెడ్డి ఆదేశాల మేరకు ఉంగుటూరు మండలంలో రేషన్ షాపులను తనిఖీ చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా మంగళవారం ఉంగుటూరు గ్రామంలో రేషన్ షాపు నెంబర్ 48 లో ఉన్న బియ్యం స్టాకును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. రేషన్ షాపులో ఉచితంగా బియ్యం ఇస్తున్నారో లేదా, బియ్యానికి డబ్బులు అడుగుతున్నారా అని సివిల్ సప్లై డిటి పలువురు లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. ఈ షాపులో మాకు రేషన్ బియ్యం ఉచితంగా ఇస్తున్నారని, ఎటువంటి డబ్బులు తీసుకోవటం లేదని , రేషన్ డీలర్ గౌరవంగా పిలుస్తూ రేషన్ ఇస్తున్నారని లబ్ధిదారులు డీటీకి తెలిపారు. ఈ షాప్ పనితీరు చాలా బాగుందని సివిల్ సప్లై డిటి స్వర్ణ దుర్గ సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో అన్ని రేషన్ షాపుల్లో ఉన్న బియ్యం స్టాక్ నిల్వలను పరిశీలించామని, ఎటువంటి తేడాలు లేవన్నారు. మండలంలో రేషన్ షాపులపై ఎటువంటి ఫిర్యాదులు లేవన్నారు. లబ్ధిదారులకు రేషన్ షాపు డీలర్లు అందరూ రేషన్ సక్రమంగా ఇస్తున్నారని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు

# స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్ర



రాయల్ జర్నలిజం,బాపట్ల,జూలై 22,:)స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చెత్త రహిత పట్టణాలలో బాపట్ల జిల్లాలో బాపట్ల పురపాలక సంఘం మొదటి స్థానం సాధించింది.అదే విధంగా రాష్ట్ర స్థాయిలో 28 స్థానంలో నిలిచింది. అందులకు కృషిచేసిన పట్టణ ప్రజలకు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో పట్టణాన్ని మరింత పరిశుభ్రతగా ఉంచే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ప్రధానంగా ప్రజలు చేయవలసిన అంశాలను కమిషనర్ వెల్లడించారు.తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేరు చేయడం, చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా డ్రైనేజీలలో వేయకుండా, వారి నివాసాలలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికుల కు విధిగా అందజేసే విధంగా అవగాహన కల్పించామన్నరు. అదేవిధంగా పట్టణంలో పూర్తిస్థాయిలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించకుండా బాపట్ల పురపాలక సంఘానికి సహకరించి ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా ఉండటం దానివల్ల ఎదురయ్యే దుష్పరిమాణాల గురించి ప్రజలకు అవగాహన కనిపించడం ద్వారా కొంతమేర విజయం సాధించామన్నారు. సదరు పరిశుభ్రత నియమాలను పాటించడం ద్వారా పట్టణాన్ని మరింత స్వచంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని కమిషనర్ అన్నారు.

# బగలాముఖిని దర్శించుకున్న తెలంగాణ సిద్దిపేట సిటీ పోలీస్ కమిషనర్ దంపతులు



రాయల్ జర్నలిజం,చందోలు,జులై 22 : బాపట్ల జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చందోలు గ్రామంలో వేంచేసిన శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట సిటీ పోలీస్ కమిషనర్ శ్రీమతి అనూరాధ- శ్రవణ్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో పూర్ణకుంభముతో వేద స్వస్తితో స్వాగతం



పలికారు, శ్రీ అమ్మవారికి విశేష పూజలు జరిపించి ఈరోజు జరిగిన హరిద్ర శృంగార్చన హోమ కార్యక్రమములో పాల్గొని పూర్ణాహుతి ద్రవ్యములు సమర్పణ చేశారు. వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదముగా సారె, చిత్రపటం ఈవో అందజేశారు,వీరితోపాటు సిఐడిఎస్పి శ్రీ ఎల్ ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి అనురాధ దంపతులు ఆలయ విశేషములు తెలుసుకొని అమావాస్య హోమ కార్యక్రమములలో ప్రసాదముల కొరకు 25,116విరాళమును సమర్పించారని ఆలయ ఈవో ఘంటసాల నరసింహామూర్తి తెలియపరిచారు.

# ఇది ప్రజలు మెచ్చిన ప్రభుత్వం

- సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆదుకుంటున్నాం
- పేదల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- 50 మందికి రూ.77 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



రాయల్ జర్నలిజం,గుంటూరు,జూలై 22:ఇది ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని, అందుకే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుల వారి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.76,72,179 విలువైన చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజారోగ్యాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ కూడా అందించకుండా పేదల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైద్య రంగానికి పెద్ద పీట వేశారని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నా మని వెల్లడించారు. తమ వద్దకు వచ్చిన బాధితులకు ఓదార్పుగా నిలవడవేం ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.3.50 కోట్ల నిధులు అందజేశామని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఆస్పత్రుల్లో లక్షల రూపాయల ఖర్చయ్యాయని, అప్పుల్లో కూరుకుపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఎల్లావుల అశోక్, వేముల జ్యోతి, గోళ్ళ ప్రభాకర్, చల్లా ఆంజనేయ ప్రసాదు, మహమ్మద్ హఫీజ్, జమీర్, ఉస్మాన్, బ్రహ్మాసాని శ్రీనివాసరావు, జబి, రియాజ్, అల్లం బాజీ, రబ్బాని, ఖుద్దూస్, జాదా, రాథం శెట్టి జగన్, సలీం, జాడ సురేష్, కంటే దిలీప్, సుఫియా, కలాం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన



రాయల్ జర్నలిజం,కర్లపాలెం. జూలై 22, కర్లపాలెం మండలం ఎం.వి.రాజుపాలెం నందు గల హై స్కూల్ లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు బాల్యవివాహాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి %+%.కృష్ణ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, బాలల హక్కులు, బాల వివాహాల వల్ల జరిగే నష్టాలు, 1098 పై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్ %వీ%.నాగమల్లేశ్వరి , ఎస్ ఎఫ్ ఐఆర్డి డిస్టిక్ కో ఆర్డినేటర్ కిషోర్, స్కూల్ హెడ్మాస్టర్ విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస రావు గ పిటి, మరియు స్కూల్ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు, ఔట్రీచ్ వర్కర్ కరీం మరియు స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగింది.

# జవహర్‌ను అవమానిస్తే ఉపేక్షించం

**కొవ్వూరు (జూలై 22):**
కొవ్వూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ ను అగ్రకుల నాయకులు అవమా నపరిస్తే ఉపేక్షించం అని దళిత నాయకులు అన్నా రు. మంగళవారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ లో దళిత నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వారు మాట్లా డుతూ జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చినప్పుడు నుండి కొవ్వూరులో అగ్రవర్ణ నాయకుల వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిమానులు పెట్టిన పెక్సీలను కొన్ని గ్రామాల్లో వాటిని చించి వేసి ఆయనను మనోవేదనకు గురి చేస్తున్నారని ఒక వర్గానికి చెందిన నాయకులతో జవహర్ ను ఇబ్బంది పెడుతున్నారని దీనికి నాయకత్వం వహిస్తున్న అచ్చిబాబు ఆయన వర్గమని దళితులు పైకి ఎదుగుదల అగ్రకుల నాయకులు ఎదగనివ్వడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన పై నమ్మకత్వం ఇచ్చిన ఎస్సీ కమిషనర్ పదవిని ఆయనను తెలుగుదేశం నాయకులు అందరూ ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆయనకు ప్రొటెక్షన్ ఇవ్వాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు . దళిత సంఘ నాయకులు అందరూ ఆయనకు అండగా ఉంటామని ఇలాంటి సంఘటనలు జరిగితే దళిత సంఘాలన్నీ ఒకటే ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా రాష్ట్ర వేదిక అధ్యక్షులు చోళ్ల రాజు, దాసరి రాజకుమార్, రాపాక సహదేవ్, మాస ఆనంద్, నాగవరపు అచ్యుతరావు, మాసాజ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# గోవా రాష్ట్ర గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వాసిరెడ్డి



విజయనగరం,జులై 22 విజయనగరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులైన పూసపాటి అశోక్ గజపతి నీ ఇటీవల గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమించారు. మంగళవారం నాడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు మాడుగుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వాసిరెడ్డి యేసుదాసు పూసపాటి అశోక్ గజపతి రాజు ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు :కూటమి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఫెన్షన్ అందజేయడం జరుగుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి, ఎమ్మెల్యే బడేటి చంటికి వినతులు అందించారు. వాటన్నింటినీ స్వయంగా పరిశీలించిన ఆయన... సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. అలాగే పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛాలు అందించారు. అలాగే పలువురు ఆయనకు ఆహ్వానపత్రికలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఫెన్షన్ మంజూరుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తనను కలుసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశ్న మీది.. గొంతు నాది

## పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన ప్రశ్నలను విద్యార్థులు, ప్రజల నుంచి ఆహ్వానించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు :**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులు, ప్రజల నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానించారు. విద్యార్థులు, ప్రజల నుంచి వచ్చిన వాటిలో ఉత్తమమైన కొన్ని ప్రశ్నలను ఎంపిక చేసి, వాటిని ప్రజల తరఫున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారు. ప్రశ్నలు పంపించే కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని విద్యార్థులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు “మీ ఎంపీ పార్లమెంట్‌లో ఏ ప్రశ్న అడగాలి?”.. అని పంపే ప్రశ్నల్లో ఎంపికైన వాటిని ఎంపీ పార్లమెంట్‌లో అడుగుతారు. అంతేకాకుండా, ఎంపికైన ప్రశ్నలు రాసిన వారిని పార్లమెంట్‌కి ఆహ్వానించి, ఒక రోజు పాటు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీ ప్రశ్నలను నేరుగా 9618194377, 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపగలరు.

# గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణ ద్వారా తనిఖీలు



భీమవరం :గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ లో ఒరిస్సా ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రతి రైలు లో ఏలూరు జిల్లా పోలీసులు, ఈగల్ డిపార్ట్మెంట్, మరియు సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహించిన సిబ్బందిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దిశానిర్దేశంలో, ఈగల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఆదేశాలపై గంజాయి అక్రమ రవాణా నివారణ కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను ఏలూరు జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించినారు.ఈ తనిఖీలను ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ గారు, హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర గారు, డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బందిఈ తనిఖీల్లో ఏలూరు 2 టౌన్ ఎస్ఐ లక్ష్మణారాయణ గారు, ఏలూరు ఆర్‌పీఎఫ్ జీఆర్పీ , ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ గారు, హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర గారు, డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

# పంచాయతీ పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికుల కుటుంబానికి నగదు సహాయం

## డిఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు



భీమవరం : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పంచాయతీ పొరుగు సేవల ఉద్యోగిని ధనాల లక్ష్మి (53) జులై 8న గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం జరిగింది. విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిన ఆమెకు కొంత అస్వస్థతగా ఉండటంతో హాస్పిటల్లో జాయిన్ అయి అక్కడ చికిత్స తీసుకుంటూ గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై స్పందించిన డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశాలతో కలెక్టరేట్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది నుండి కొంత మొత్తాన్ని సేకరించి వారి కోడలు ధనాల పెద్దింట్లకు నగదును డిఆర్ఓ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ధనాల లక్ష్మి భీమవరం 18వ వార్డు మున్సిపల్ క్వార్టర్స్ లో నివాసం ఉండేవారు.

# రేషన్ షాపు డీలర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి





.భీమవరం : ఆకివీడు నగర పంచాయతీ, సచివాలయం-1 పరిధిలో 29వ నెంబరు రేషన్ షాపును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రేషన్ షాపు ద్వారా సరుకులు సక్రమంగా పంపిణీ జరగడం లేదన్న ఫిర్యాదు మేరకు ఈ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి సరుకుల వివరాలు, నాణ్యత, రికార్డులును పరిశీలించారు. 65 సంవత్సరాల పైబడిన రేషన్ కార్డుదారుల ఇంటికి వెళ్లి సరుకులు అందించాలని డీలరును ఆదేశించారు. సమయపాలన పాటించి కార్డుదారులకు సకాలంలో సరుకులు పంపిణీ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట డీఎస్ఓ ఎన్.సరోజ, ఏఎస్ఓ రవిశంకర్, తహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



# నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేస్తున్న పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు




భీమవరం. : జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి , ఆదేశానుసారం మహిళా సంబంధిత నేరాలలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలను సేకరించి, నేర నిరూపణ చేసి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేస్తున్న పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు..పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లైంగిక సంబంధం పెట్టుకుని, అనంతరం పెళ్ళికి నిరాకరించిన వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5,000 జరిమానా విధిస్తూ తుది తీర్పును వెల్లడించిన గౌరవ ఏలూరు 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్. మురళీ కృష్ణ ......

**నిందితుని వివరములు:**

అంజురి ప్రసన్న కుమార్, తండ్రి: రామకృష్ణ, వెంకటరామాపురం గ్రామం, పెనుగొండ మండలం.

**కేసు వివరములు:-**

నిందితుడు తన చిక్కుడు పొలంలో ఏడేళ్లకు పైగా కూలీగా పనిచేసిన బాధితురాలని పెళ్లి చేసుకుంటానని అబద్ధపు వాగ్దానాలతో నమ్మించి, లైంగిక దోపిడీకి పాల్పడ్డాడు. అనంతరం బాధితురాలి తల్లిదండ్రులు పెళ్లి కోసం నిందితుడిని సంప్రదించగా పెళ్లికి నిరాకరించడంతో ది.22-12-2021 తేదీన బాధితురాలు పెనుగొండ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయగా, అప్పటి సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. మోహన్ రావు Cr.No.392/2021. U/S 417, 376(2)(n) కేసు నమోదు చేయగా, అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.వి. నాగేశ్వర రావు క్షుణ్ణంగా దర్యాప్తు చేసి తణుకులోని గౌరవనీయులైన ఎ.జె.ఎఫ్.సి.ఎం. కోర్ట్-IIలో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం గౌరవ ఏలూరు 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్.వి.వి.ఎస్. మురళీ కృష్ణ సదరు నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5,000 జరిమానా విధిస్తూ ఈ రోజు తుది తీర్పును వెల్లడించడం జరిగింది.ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. రామ్ ఆంజనేయులు ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించగా, సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరచడం ద్వారా ఈ కేసులో త్వరితగతిన తీర్పు వెలువడేందుకు కీలకంగా వ్యవహరించిన ప్రస్తుత పెనుగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్, సబ్-ఇన్‌స్పెక్టర్ కె. గంగాధర రావు మరియు హెడ్ కానిస్టేబుల్ ఎ. తిమ్మరాజు, కానిస్టేబుల్ ఎం. నాగబాబు ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# వైరల్ జ్వరాల కారణంగా ఎటువంటి మరణం సంభవించకూడదు

## జ్వరాలు సోకిన వారికి ముఖ్యంగా గర్భిణీలకు వెంటనే చికిత్స అందించాలి

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవిస్తే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరిక

ఏలూరు, జూలై , 22 : జిల్లాలో వైరల్ జ్వరాల కారణంగా ఎటువంటి మరణం సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా వైద్యాధికారులు, జిల్లాలోని ప్రాథమిక,సామజిక ఆరోగ్య కేంద్రాలు వైద్యాధికారులతో మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి వైరల్ జ్వరాలు ప్రభలకుండా, వాటి బారిన ఎవరూ పడకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వైరల్ జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి తక్షణమే వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మలేరియా సోకిన గర్భిణీలకు వెంటనే చికిత్స అందించాలని, ప్రమాద పరిస్థితి వరకు వేచి ఉండకుండా వెంటనే దగ్గరలోని సామజిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏమైనా మరణం సంభవిస్తే సంబంధింత వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వైరల్ జ్వరాలు వ్యాప్తి అధికంగా ఉందని, వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఆయా ఇళ్ల పరిసర ప్రాంతాలలో ప్రతీ ఇంటిని ఏఎన్ ఎం, ఆశా సిబ్బంది సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి గుర్తిస్తే వెంటనే వారిని ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందించాలన్నారు. వైరల్ జ్వరాలు నియంత్రణకు అవి వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా, మురుగునీరు లేకుండా చూడాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా వైద్య శాఖాధికారి, డివిజనల్ అధికారులు వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన గ్రామాలలోను, ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి, పరిస్థితులను పరిశీలించాలన్నారు. దోమల నిర్మూలనకు ఫాగింగ్, మురుగుకాల్వలలో స్ప్రేయింగ్ చేయించాలని, మురుగు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వదలాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జె. అమృతం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. ప్రసాద్, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# హాస్టల్ రూం టు యుద్ధభూమి..

## ఆర్మీకి డ్రోన్లు అమ్ముతున్న హైదరాబాద్ బిట్స్ పిలాని స్టూడెంట్స్



హైదరాబాద్: హైదరాబాద్ బిట్స్ పిలానికి చెందిన ఇద్దరు ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అద్భుతం చేశారు. తమ హాస్టల్ రూంలోనే 300 కి.మీ వేగంతో, రాడార్‌కు చిక్కని కమికేజ్ డ్రోన్‌లను తయారు చేశారు. అంతే కాదు.. భారత సైన్యానికి ఆ డ్రోన్లను విక్రయిస్తున్నారు. ఇండియన్ ఆర్మీ విదేశాల నుంచి డ్రోన్లు దిగుమతి చేసుకోవటాన్ని తగ్గించడమే లక్ష్యంగా, సాధారణ విడిభాగాలతోనే ఈ డ్రోన్‌లను రూపొందించారు. లింక్డ్ఇన్ ద్వారా ఆర్మీ అధికారులకు పరిచయం చేసి, డెమోలతో ఆర్డర్‌లు దక్కించుకున్నారు.త్రీ ఇడియట్స్ సినిమాలో తన టాలెంట్‌తో డ్రోన్ తయారు చేసి ప్రిన్సిపల్ నుంచి సరైన మద్దతు లేక చనిపోయిన జాయ్ లోబో పాత్ర గుర్తుంది కదా? హాస్టల్ రూంలో అతడు డ్రోన్ తయారు చేయగా.. వైరస్ (ప్రిన్సిపల్) ఆ ప్రాజెక్టును ఒప్పుకోకపోగా.. అవమానించటంతో అతడు సూసైడ్ చేసుకుంటాడు. బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్‌లోనూ జాయ్ లోబోలు ఉన్నారు. క్యాంపస్‌కు చెందిన ఇద్దరు 20 ఏళ్ల ఇంజినీరింగ్ స్టూడెంట్స్.. త్రీ ఇడియట్స్ సినిమాను తలదన్నేలా అద్భుతం సృష్టించారు. అచ్చం ఆ మూవీలో మాదిరిగానే తమ హాస్టల్ రూంలోనే బాంబులు వేయగల కమికేజ్ డ్రోన్‌లను తయారు చేశారు. అంతే కాదు.. వాటిని భారత సైన్యానికి విక్రయిస్తూ దేశ రక్షణలో భాగమయ్యారు. జమ్మూ, చండీగఢ్, బెంగాల్‌లోని పనగఢ్, అరుణాచల్ ప్రదేశ్‌లోని ఆర్మీ యూనిట్లు ఇప్పటికే వీరి డ్రోన్‌లను కొనుగోలు చేశాయి.బిట్స్ పిలానిలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన జయంత్ ఖత్రీ, కోల్‌కతాకు చెందిన ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థి సౌర్య చౌదరి 'అపోలియన్ డైనమిక్స్' అనే స్టార్టప్‌ను ప్రారంభించి కేవలం రెండు నెలల్లోనే కమికేజ్ డ్రోన్లు తయారు చేశారు. వాటిని ఇండియన్ ఆర్మీకి విక్రయిస్తూ తమ టాలెంట్ ఏంటో ప్రపంచానికి చాటి చెప్పారు. దిగుమతి చేసుకున్న డ్రోన్‌లపై ఇండియన్ ఆర్మీ ఆధారపడటాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని వారు చెబుతున్నారు.సాధారణ విడిభాగాలతోనే డ్రోన్‌లను రూపొందించి, భారతీయ భూభాగానికి అనుగుణంగా సిస్టమ్‌లను మోడిఫై చేశారు. అనంతరం లింక్డ్ఇన్‌లో ఆర్మీ అధికారులకు కోల్డ్ మెసేజ్‌ల ద్వారా తమ ఉత్పత్తులను పరిచయం చేశారు. ఒక కల్నల్ స్పందించి.. డెమో కోసం వీరిని చండీగఢ్‌కు పిలిచారు. చండీగఢ్‌లో బాంబులు వేయగల రేసింగ్ డ్రోన్‌ల ప్రత్యక్ష డెమో జరగ్గా.. వీరి డ్రోన్లు అద్భుత పనితీరు కనబరిచాయి. దీంతో ఇండియన్ ఆర్మీ నుంచి ఆర్డర్లు పెరిగిటన్లు ఖత్రీ వెల్లడించారు.కాగా, వీరి ప్రధాన ఉత్పత్తి కమికేజ్ డ్రోన్. ఇది గంటకు 300 కి.మీ. పైగా వేగంతో ప్రయాణిస్తుంది, ఇది సాధారణ వాణిజ్య యుఎవిల కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగం. అంతేకాదు.. ఇది 1 కిలోల పేలోడ్‌ను అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యంపై గురిపెట్ట గలదు. వీరి డ్రోన్‌లు వేగంగా ప్రయాణించటమే కాదు.. రాడార్‌లకు కూడా చిక్కకుండా ప్రయాణం చేయలగవు. ప్రతి డ్రోన్‌ను ధృఢత్వం, అత్యంత విశ్వసనీయత, అనుకూలతతో తయారు చేస్తామని సౌర్య చౌదరి తెలిపారు. 'రోబోటిక్స్ పట్ల మాకు ఉన్న ప్రేమ మమ్మల్ని కలిపింది. మేము క్యాంపస్‌లో డిఫెన్స్-టెక్ క్లబ్‌తో ప్రారంభించాం. తర్వాత ఆర్డర్‌లు రావడం మొదలయ్యాయి. అప్పుడే మేము దీన్ని పెద్ద ఎత్తున చేయాలని నిర్ణయించుకున్నాం." అని చౌదరి అన్నారు.ప్రస్తుతం వీరి బృందంలో ఆరుగురు బీటెక్ సెకండియర్ విద్యార్థులు ఉన్నారు. మిషన్ సౌలభ్యాన్ని పెంచడానికి నెక్స్ట్-జనరేషన్ విటిఓఎల్ (వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్) మరియు ఫిక్స్‌డ్-వింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై పనిచేస్తున్నారు. అంతేకాదు.. సైనిక సిబ్బందికి, గతంలో ఎటువంటి విమానయాన అనుభవం లేని వారికి కూడా ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు.

# మందుబాబులకు అలర్ట్..

## కాస్ట్లీ బాటిల్‌లో కల్తీ లిక్కర్, స్పిరిట్‌తో మద్యం తయారీ



హైదరాబాద్: సూర్యాపేట జిల్లా రామాపురంలో భారీ నకిలీ మద్యం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడుల్లో 178 బ్రాండ్ల కల్తీ లిక్కర్, రూ. 2 కోట్ల విలువైన స్పిరిట్, ఖాళీ బాటిళ్లు, లేబుళ్లు పట్టుబడ్డాయి. ఒరిజినల్ సీసాల్లో సగం నీరు, స్పిరిట్ కలిపి విక్రయిస్తున్నట్లు తేలింది. హైదరాబాద్‌లోని కృష్ణపద్మ స్పిరిట్ కంపెనీ నుంచి ముడిసరుకు తెచ్చి, ఏపీ సరిహద్దులోని రైస్ మిల్లులో తయారు చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ముఠాలోని శంకర్‌తో పాటు మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేశారు.మందుబాబులకు అలర్ట్. మీరు తాగే లిక్కర్ అసలైనది కాకపోవచ్చు. ఎందుకంటే.. కొందరు కల్తీ రాయుళ్లు మద్యాన్ని కూడా కల్తీ చేసేస్తున్నారు. తాజాగా.. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంలో భారీగా కల్తీ లిక్కర్ పట్టుబడింది. తెలంగాణ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, హుజూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో భారీ నకిలీ మద్యం దొరికింది. ఒరిజినల్ ఖాళీ బాటిళ్లను సేకరించి, అందులో సగం నీళ్లు, కొంత స్పిరిట్, కొంత అసలు మద్యం కలిపి, సీల్ వేసి మార్కెట్లోకి విక్రయిస్తున్నట్లు తేలింది. ఈ కల్తీ ఒకటి రెండు బ్రాండ్లకు పరిమితం కాకుండా, ఏకంగా 178 బ్రాండ్లలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.పోలీసులు దాదాపు 15 లక్షల రూపాయల విలువైన కల్తీ విస్కీని స్వాధీనం చేసుకున్నారు. ఇది కేవలం ప్యాక్ చేసి సిద్ధంగా ఉన్న కల్తీ మద్యం మాత్రమే. షాకింగ్ విషయం ఏటంటే.. నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్పిరిట్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, మార్కెట్లోకి పంపడానికి సిద్ధంగా ఉన్న 11 వేల ఖాళీ బాటిళ్లు, వాటికి అతికించాల్సిన 20 లేబుల్ బండిళ్లు కూడా పట్టుబడ్డాయి. ఖరీదైన బ్రాండ్ల సీసాలను సేకరించి, వాటికి సరిపడా మూతలు, లేబుళ్లను అక్రమార్కులు తయారు చేస్తున్నారు. ఆ సీసాలలో స్పిరిట్‌తో తయారుచేసిన కల్తీ మద్యాన్ని నింపి, ఒరిజినల్ తరహా మూతలు బిగిస్తున్నారు. బాటిల్ క్యాప్‌ల నుంచి హాలోగ్రామ్ సీల్స్ వరకు అన్నీ ఒరిజినల్‌ను పోలి ఉండేలా కాపీ చేయడంతో మార్కెట్‌లోకి వచ్చాక ఇది నకిలీ బాటిల్ అని గుర్తించడం చాలా కష్టంగా మారుతోంది.ఈ ముఠా హైదరాబాద్‌లోని కృష్ణపద్మ అనే స్పిరిట్ కంపెనీ నుంచి టన్నుల కొద్దీ స్పిరిట్‌ను కొనుగోలు చేసి, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని ఒక రైస్‌మిల్లులో రహస్యంగా కల్తీ సరుకు తయారు చేస్తున్నారు. ప్రముఖ బ్రాండ్ల పేరుతో ఈ కల్తీ మద్యాన్ని మార్కెట్‌లోకి పంపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం, రేపల్లె, అమలాపురం వంటి పలు కీలక ప్రాంతాల్లోనూ ఈ ముఠా నకిలీ మద్యాన్ని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.తాజాగా లిక్కర్ ముఠా గుట్టు రట్టయింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో కౌంటర్ విధులు నిర్వహిస్తున్న శంకర్‌తో పాటు మరికొందరు ఈ ముఠాలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఈ భారీ దందా విషయం బహిర్గతమైంది.


# ఏపీలో ఆ రైతులందరికి శుభవార్త.. బ్యాంక్ అకౌంట్‌లలోకి డబ్బులు



అమరావతి : మామిడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నారు. త్వరలోనే రూ.150 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జూన్, జులై నెలల్లో సేకరించిన మామిడికి సబ్సిడీ అందిస్తారు. రైతుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూడా మద్దతు ధర లభిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతులకు అండగా నిలిచింది.. ఈ మేరకు వారికి సబ్సిడీని అందజేస్తోంది. తాజాగా మరోసారి చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి రైతులకి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుంది. ఇప్పటివరకు సేకరించిన మామిడికి కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఈ సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు త్వరలోనే రైతుల ఖాతాల్లో ఈ డబ్బు జమ చేస్తామని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో మామిడి పంట వివరాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జేసీ విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్, వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, ఉద్యానశాఖ డీడీ మధుసూదన్, పమార్కెటింగ్ శాఖ ఏడీ పరమేశ్వరన్, ట్టుశాఖ జేడీ పద్మావతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.మామిడి రైతులకి సబ్సిడీ సక్రమంగా అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూన్ నెలలో సేకరించిన మామిడికి జులైలో సబ్సిడీ ఇస్తారు. జులైలో సేకరించిన మామిడికి ఆగస్టులో సబ్సిడీ ఇస్తారు. ఏపీ ప్రభుత్వం 2.25 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని సేకరించింది. ఈ మేరకు 22,435 మంది రైతుల వివరాలను మండల స్థాయి బృందాలకు అందిస్తారు. ఈ మేరకు గ్రామ స్థాయి అధికారులతో మండల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు కలిసి రైతుల వివరాలను పరిశీలిస్తారు. రైతుల బ్యాంకు ఖాతాలు, IFSC కోడ్, ఈ-క్రాప్ వివరాలను సరి చూస్తారు. చిత్తూరు జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూడా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది.. ఈ మేరకు వారి జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారుల్ని ఆదేశించారు. కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యం, రొంపిచెర్ల, పలమనేరు, పులిచెర్ల, యాదమరి, సదుం మండలాల అధికారులతో మాట్లాడారు. మామిడి కాయలకు సంబంధించి సబ్సిడీ సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడాలని.. ఆ బాధ్యత మండల అధికారులపై ఉంది అన్నారు. మొత్తం మీద రైతులకు మరో రూ.150 కోట్లు డబ్బులు బ్యాక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు అధికారులు.

# ఏపీలో కొత్తగా మరో మండలం ఏర్పాటు..


## ఆ జిల్లాలోనే, ఆ మండలాన్ని విభజించి రెండుగా!




అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో వై.రామవరం మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మళ్ళీ తెరపైకి వచ్చింది. గతంలో చంద్రబాబు నాయుడు ఈ హామీ ఇచ్చారు, కానీ అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ప్రభుత్వం ఆ ఫైలును బయటకు తీసి, త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వై.రామవరం అప్పర్‌ను ఒక మండలంగా, గుర్తేడును మరొక మండలంగా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త మండలం ఏర్పాటు అంశం తెరపైకి వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై.రామవరం మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వై.రామవరం మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేయాలని చూస్తోంది. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ హామీ ఇచ్చారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు.. ఇప్పుడు మళ్లీ ఆ ఫైలును ప్రభుత్వం బయటకు తీసింది.. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా వై.రామవరం మండల కేంద్రానికి చేరుకోవాలంటే గిరిజనులు చాలా కష్టాలు పడేవారు. జిల్లాల విభజన జరగకముందు.. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017 జూన్ 8న తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో స్థానికులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. వెంటనే స్పందించి చంద్రబాబు.. ఈ మండలాన్ని విభజిస్తామని.. మరో కొత్త మండలం ఏర్పాటు చేస్తామని స్వయంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు అనంతరం ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి.. కానీ ఆ తర్వాత ప్రక్రియ మాత్రం జరగలేదు. గత ప్రభుత్వ హాయాంలో ఈ కొత్త మండలం అంశాన్ని పట్టించుకోలేదు.ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించిన సమయంలో.. ఈ కొత్త మండలం ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఆ వెంటనే సంబంధిత అధికారులు మండల విభజన ఫైలును బయటకు తీశారు. అందుకు తగిన విధంగా వై రామవరం అప్పర్‌ను మండల కేంద్రంగా కొనసాగించాలని ప్రతిపాదించారు. ఈ మండలంలో ఆరు పంచాయతీలు ఉండేలా చూస్తున్నారు. అలాగే వై.రామవరం లోయర్‌కు గుర్తేడును మండల కేంద్రంగా చేయాలని భావిస్తున్నారు. దీని పరిధిలో 11 పంచాయతీలు ఉండే అవకాశం ఉంది. ఈ మేరకు కొత్త మండలం ఏర్పాటుకు సంబంధించి అప్పటి సబ్ కలెక్టర్ కొన్ని సూచనలు చేశారు. త్వరలోనే కొత్త మండలం ఏర్పాటుకు సంబంధించి.. ఏపీ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు. అలాగే ఏపీలో ఒకటి, రెండు కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటుగా మరికొన్ని మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి.

# మళ్లీ పెళ్లిళ్లు సహా శుభాకార్యాల సందడి మొదలు..

## నెలల వారీగా మంచి ముహూర్తాలు, ఆ 3 ముహూర్తాలకు తిరుగులేదట



అమరావతి : రెండు నెలల విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ పెళ్లి సందడి మొదలుకానుంది. శ్రావణమాసంలో శుభ ముహూర్తాలు ఉండటంతో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలకు ముహూర్తాలు ఖరారయ్యాయి. జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో అనేక శుభ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో కళ్యాణ మండపాలకు డిమాండ్ పెరిగింది. ఈ సందడితో పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, వంట మాస్టర్లతో సహా అనేక మందికి ఉపాధి లభిస్తుంది.రెండు నెలలుగా శుభకార్యాలకు బ్రేక్ పడింది.. మే నెలతో ముహూర్తాలు ముగియడంతో శుభకార్యాలు ఆగిపోయాయి. ఆషాడమాసం కావడంతో పెళ్లిళ్లు సహా ఏ సందడి లేకుండా పోయింది. అయితే మళ్లీ శుభకార్యాల సందడి మొదలు కాబోతోంది. శ్రావణమాసం ఈ నెలలోనే ప్రారంభంకానుండటం.. శుభ ముహూర్తాలు ఉండటంతో హడావిడి మొదలవుతోంది. పల్లెల నుంచి పట్టణాల వరకు పెళ్లిళ్లు సహా అన్ని శుభాకార్యాలకు ఏర్పాట్లు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మరీ ముఖ్యంగా పెళ్లిళ్లతో పాటుగా గృహ ప్రవేశాలకూ బలమైన ముహూర్తాలు ఉన్నాయంటున్నారు. దీంతో మళ్లీ పెళ్లి బాజాలతో సందడి మొదలు కాబోతోంది.పెళ్లిళ్ల కోసం జులై నెలలో 26, 31 తేదీలు, ఆగస్టు 9న రెండు శుభ ముహూర్తాలు ఉన్నాయంటున్నారు. ఆ మూడు ముహూర్తాలలో రాష్ట్రవ్యాప్తంగా వందలాది జంటలు వివాహ బంధంతో ఒక్కటి కానున్నాయి అంటున్నారు పురోహితులు. ఒకవేళ గృహ ప్రవేశాలకు అయితే కనుక.. ఈ నెల 30తో పాటు ఆగస్టు 3, 9 తేదీల్లో అనువైన ముహూర్తాలున్నాయి అంటున్నారు. ఈ మేరకు కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారంతా ఆయా శుభ సమయాల్లో గృహప్రవేశాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. నెలలో వారీగా ముహూర్తాలను చూస్తే.. జులై నెలలో 26, 30, 31.. ఆగస్టు నెలలో 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17.. సెప్టెంబరు నెలలో 24, 26, 27, 28.. అక్టోబరు నెలలో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22, 24, 29, 30, 31.. నవంబరు నెలలో 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30 ఉన్నాయి అంటున్నారు.ముహూర్తాల సంగతి అలా ఉంటే.. శుభాకార్యాలు చేసుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నవారికి పెద్ద సమస్యే వచ్చి పడింది. అసలే వర్షాకాలం కావడంతో ఎప్పుడు వాన పడుతుందో కూడా తెలియని పరిస్థితి అందుకు ఎక్కువమంది రిస్క్ తీసుకోవడం ఎందుకని కళ్యాణమ ండపాలను బుక్ చేసుకుంటున్నారు. కొం దరైతే ఒక నెల ముందుగానే కళ్యాణ మండ పాలు, ఫంక్షన్ హాల్స్‌ను బుక్ చేసుకుంటున్నారట. ముహూర్తాల సందడి మొదలు కానుండటంతో ఎంతోమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, వంట మాస్టర్లు, వస్త్రాలు, బంగారం, బ్యూటీషియన్లు, స్వీట్ షాపులు, ట్రావెల్స్, పూలు, ఆర్కెస్ట్రా, బ్యాండ్, సన్నాయి ఇలా ఎంతోమందికి పనులు దొరుకుతాయి. నవంబర్ వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదం టున్నారు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి దొరుకుతుంది. ఇప్పటికే చాలామంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారట.. అడ్వాన్సులు కూడా ఇచ్చేసుకుంటున్నారట. మొత్తానికి ఏపీలో శ్రావణమాస సందడి మొదలైనట్లే ఉంది.

# భారీ వర్షాలు.. వాళ్లకు వర్క్‌ఫ్రమ్ హెమ్ ఇవ్వాలని సైబరాబాద్ పోలీసుల సూచన!



హైదరాబాద్:హైదరాబాద్‌లో వర్షం పడితే పరిస్థితి ఎలా ఉంటుందో నగరవాసులకు ప్రత్యేకంగా చెప్పక్కర్లే.. చిన్న వర్షం కురిసినా హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో రోడ్లు, కాలనీలన్ని చెరువలను తలిపిస్తాయి. దీంతో నగరవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఇక ట్రాఫిక్ విషయానికి వస్తే వర్షం కురిస్తే కిలోమీటర్ల కొద్ది వాహనాలు నెమ్మదిగా కదుతూ ఉంటాయి. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌లోనే వాహనదారులు వేచి ఉండాల్సి వస్తుంది. అయితే మంగళవారం హైదరాబాద్‌లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సైబరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు. నేపథ్యంలోనే సైబరాబాద్ పరిధిలోని ఐటీ కంపెనీలుకు పోలీసులు కొన్ని సూచనలు చేశారు. మంగళవారం రోజు ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ పద్ధతిని అమలు చేయాలని సూచించారు. ఇందుకు ఐటీ కంపెనీ యజమానులు సహకరించాలని కోరారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు.అంతేకాకుండా నగరంలోని వాహనదారులకు కూడా పోలీసులు కొన్ని సూచనలు చేశారు. సైబరాబాద్ ప్రాంతంలో వర్షపాతం కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం ఉందని.. కాబట్టి సాయంత్రం వేళల్లో ఈ మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు తమకు ఉన్న ఇతర ప్రత్యేక మార్గాలను ఎంచుకోవడం వల్ల ఇబ్బందులు పడకుండా తమ ప్రయాణాన్ని సాగించవచ్చని తెలిపారు.

# తెల్లారి అడవిలోకి వెళ్లిన యువకుడు.. ఒక్కసారిగా కదిలిన పొదలు.. భయం భయంగా..!

అమరావతి :అదంతా అడవి ప్రాంతం అక్కడ నివసించే ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బిక్కుక్కుమంటూ బ్రతకాల్సిందే. నిత్యం, పులులు, ఎలుగుబంట్లు సంచరించే ఈ ప్రాంతంలో ఎప్పుడు ఎటునుంచి ఏ జంతువు వస్తుందో, ఏ క్రూరమృగం వచ్చి దాడి చేస్తుందో తెలియక ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని జీవిస్తున్నారు. అనుకున్నట్టే ఇటీవల స్థానకంగా నివసించే ఓ చెంచు యువకుడిపై ఒక్కసారిగా పెద్దపులి దాడి చేసింది. గమనించిన స్తానికులు కేకలు వేయడంతో ఆ పెద్దపులి చెంచు యువకుడిని ప్రాణాలతో వదిలేసి అడవిలోకి పారిపోయింది.వివరాల్లోకి వెళితే.. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మండలం సదరం పెంట చెంచు గుడానికి చెందిన పులిచెర్ల అంకన్న అనే యువకుడిపై సోమవారం రాత్రి పెద్దపులి దాడి చేసింది. అంకన్న గుడెం శివారులో బహిర్భుమికి వెళ్లడంతో పొదల్లో దాక్కొని ఉన్న పెద్దపులి ఒక్కసారిగా అంకన్న పై గాండ్రింపులతో దాడి చేసింది.



వెంటనే అతను కేకలు వేయడంతో గూడెం వాసులు పెద్ద ఎత్తున కేకలు వేసుకుంటూ అక్కడి చేరుకున్నారు. స్థానికుల అరుపుల శబ్దాలు విన్న పెద్దపులి భయపడిపోయి అంకన్నను అక్కడే వదిలేసి అడవిలోకి పారిపోయింది. పులి దాడి నుంచి బయటపడిన అంకన్నకు కాళ్లకు చేతులకు తీవ్రమైన గాయాలు అయ్యాయి.విషయం తెలుచుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే పులిచెర్ల అంకన్నను ద్విచక్ర వాహనంపై ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించారు. అటవీకి సమీపంలోని చెంచు గిరిజనులపై పెద్దపులి దాడి చేయడంతో స్థానిక గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అదృష్టవశాత్తు అంక్కన్న ప్రాణాలతో బయటపడడంతో స్థానికులంతా ఊపిరిపీల్చుకున్నారు. ఏది ఏమైనప్పటికీ పెద్ద పులుల నివసిస్తున్న అభయారణ్యంలో గిరిజనులు జాగ్రత్తగా ఉండాలని.. ఆదమరిస్తే తమ ప్రాణాలకే పెనుముప్పుగా మారుతుందని పలువురు ప్రజలు వాపోతున్నారు.

# శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో అదో మాదిరి ఆకారం.. వల వేసి దగ్గరకు లాగి చూడగా..



నంద్యాల: జిల్లా శ్రీశైలం జలాశయం ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా గుర్రపు డెక్క వచ్చి చేరుతుంది. ఈ గుర్రపు డెక్కన్ చూడగానే ఏదో వరి నాడు లెక్క కనిపిస్తుంది. ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో ఇప్పటికే లక్షకు పైగా క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతుంది. అయితే ఈ గుర్రపు టెక్క ఎక్కువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహానికి కొట్టుకొని వచ్చి శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్‌కి చేరుతుందిజ. ఇదంతా ఒక్క దక్కరకు చేరి చూడగానే ఏదో ఉద్యానవనంలా కనిపిస్తోంది. ఈ దృశ్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది.జలాశయం బ్యాక్ వాటర్‌లో సగభాగం గుర్రపుడెక్కతో విస్తరించుకుంది. పచ్చని ఆకులతో నీటిపై విస్తరించుకుంటున్న ఈ గుర్రపుచెక్క శ్రీశైలం అందాలను చూసేందుకు వచ్చే పర్యాటకులకు కనువిందు చేస్తోంది. ఈ దృశ్యం చూడడానికి ఎంతో అందంగా కనిపించడంతో పర్యాటకులు దీన్ని చూసేందుకు అసక్తి చూపుతున్నారు. అయితే నీటిమొత్తం విస్తరిస్తున్న ఈ గుర్రపు డెక్కను త్వరగతిన తొలగించకుంటే వాటి ఆకులు కుళ్లిపోయి వరద నీరు నీరు కలుషితం అయ్యే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. వాటి కారణంగా జలాశయంలోని చేపలకు కూడా ఇబ్బందులు ఎదురైతాయి అంటున్నారు. ఈ గుర్రపు డెక్క పూర్తిస్థాయిలో విస్తరించక ముందే తొలగించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో 2018 సంవత్సరంలో కూడా ఇలానే గుర్రపుడెక్క భారీగా శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరింది. అప్పుడు కూడా కొన్ని రోజు తర్వాత దాన్ని తొలగించినట్టు తెలుస్తోంది.

# స్నేహితులే హంతకులు..

## కాంగ్రెస్ నేత హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు!



హైదరాబాద్: మెదక్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అనిల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆస్తి వివాదాలే హత్యకు కారణమని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి ప్రధాన నిందితుడు. రవీందర్ రెడ్డికి, అనిల్‌కు మధ్య పెట్రోల్ బంక్ విషయంలో వివాదం నడుస్తోంది. రవీందర్ రెడ్డితో పాటు నాగభూషణం, నాగరాజు కలిసి అనిల్‌ను హత్య చేయాలని పథకం వేశారు. బిహార్‌లో తుపాకీ కొనుగోలు చేసి, షాబుద్దిన్ అనే వ్యక్తితో షూటింగ్ ప్రాక్టీస్ చేయించారు. పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.మెదక్ జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ నెల 14న అనిల్‌ను కొందరు దుండగులు వరిగుంతం సబ్‌స్టేషన్ వద్ద కాల్చి చంపిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఆస్తి వివాదాలే హత్యకు కారణమని, స్నేహితులే హంతకులు అని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులను గుర్తించామని, అందులో ఐదుగురుని అదుపులో తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.అనిల్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిని పోలీసులు ఏ1గా చేర్చారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ1 అయిన రవీందర్ రెడ్డి, అతని భార్య లక్ష్మికి అనిల్ గతంలో అనుచరుడిగా ఉన్నాడు. లక్ష్మీ మరణం తర్వాత రవీందర్ రెడ్డి, అనిల్‌కి మధ్య విభేదాలు వచ్చాయి. పెట్రోల్ బంక్ విషయంలో కొద్ది కాలంగా ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. గ్రామంలోనూ అనిల్ తనపై దుష్ప్రచారం చేస్తున్నాడని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నాడు. రవీందర్ రెడ్డితో పాటు నాగభూషణం, నాగరాజు అనే వ్యక్తులకి అనిల్‌తో గొడవలు ఏర్పడ్డాయి.ఈ క్రమంలోనే రవీందర్ రెడ్డి, నాగభూషణం, నాగరాజు ముగ్గురు కలిసి అనిల్‌ను చంపేయాలని అనుకున్నారు. కత్తులతో అయితే అనిల్ తిరిగి దాడి చేస్తాడనే అనుమానంతో.. గన్‌తో చంపాలని నిర్ణయించుకున్నారు. బిహార్‌లో సుచిత్ అనే వ్యక్తి వద్ద వీళ్లు ఫరీద్ అనే వ్యక్తితో తుపాకీ కొనుగోలు చేయించారు. నేపాల్ బోర్డర్‌లో ఫరీద్ ఫైరింగ్ ప్రాక్టీస్ కూడా చేశాడు. తుపాకీతో జమ్మికుంటలో ట్రైన్ దిగిన ఫరీద్‌ను నాగరాజు పికప్ చేసుకున్నాడు.ఈ నెల 14న అనిల్‌తో పాటు శేఖర్, నాగభూషణం అనే ఇద్దరూ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కి వెళ్లారు. ఆ తర్వాతక హైదరాబాద్‌లోనే ఓ సెటిల్‌మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారు. హత్య జరిగే వరకు నిందితులు అనిల్‌తోనే ఉన్నారు. ఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్‌ని హత్య చేయాలని ప్లాన్ చేశారు. వరిగుంతం వద్ద షాబుద్దిన్ అనే వ్యక్తి అనిల్‌పై కాల్పులు చేశారు. ఒకప్పుడు అనిల్ స్నేహితులుగా ఉన్నవాళ్లే ఇప్పుడు శత్రువులై చంపేశారు. ఈ కేసులో ఏ1గా కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి, ఏ2 నాగరాజు, ఏ3గా నాగభూషణాన్ని పోలీసులు చేర్చారు. మొత్తం ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. మరో ఇద్దరి కోసం గాలింపులు చేస్తున్నారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు చెక్..

## త్వరలో డ్రైవర్‌లేని 'రాపిడ్ పాడ్ ట్యాక్సీ'లు, ఈ మార్గాల్లోనే..!

హైదరాబాద్: హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు హెచ్ఎండిఎ, యు ఎంటీఏలు పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ (పిఆర్‌టి) విధానంపై దృష్టి సారించాయి. డ్రైవర్ రహిత, బ్యాటరీతో నడిచే ఈ చిన్న 'పాడ్స్' రోజుకు 2 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చగలవు. భూసేకరణ అవసరం లేకుండానే ప్రస్తుత రోడ్ల పక్కన వీటిని ఏర్పాటు చేయవచ్చు. రాయదుర్గ్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్, కాచిగూడ – ఎయిర్‌పోర్టు వంటి మార్గాల్లో వీటిని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు. ఇది ట్రాఫిక్‌ను తగ్గించి, సమయాన్ని ఆదా చేస్తుందని ఆశిస్తున్నారు.రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో హైదరాబాద్ నగరం ట్రాఫిక్ సమస్యతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సాధారణ సమయాల్లోనే కాకుండా, వర్షాలు కురిసినప్పుడు నగరంలోని ప్రధాన రహదారులు జలమయం కావడంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) పరిధిలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (యు ఎం టిఎ) ప్రత్యామ్నాయ రవాణా విధానాలపై దృష్టి



సారించింది.యు ఎం టిఎ చేపట్టిన అధ్యయనంలో విదేశాల్లో పలు నగరాల్లో విజయవంతంగా అమలవుతున్న పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ (పిఆర్‌టి) విధానం హైదరాబాద్‌కు అనువుగా ఉంటుందని తేలింది. ఈ పిఆర్‌టి వ్యవస్థలో చిన్న 'పాడ్స్' (బాక్సులు) ఉంటాయి, వీటిలో 4–6 మంది ప్రయాణికులు తమ లగేజీతో సహా సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. డ్రైవర్ రహితంగా, పూర్తిగా ఆటోమేటిక్‌గా, బ్యాటరీతో నడిచే ఈ పాడ్‌లు వాయు కాలుష్యానికి ఆస్కారం లేకుండా రోజుకు 2 లక్షల మంది వరకు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చగలవు.ఈ పీఆర్టీ వ్యవస్థ ఏర్పాటుకు ఉన్న అదనపు ప్రయోజనం భూసేకరణ అవసరం లేకపోవడం. ప్రస్తుతం ఉన్న రోడ్ల మధ్యలో లేదా రోడ్లకు ఇరువైపులా ఈ సేవలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అధ్యయనం చేస్తున్న మార్గాల్లో రోడ్లకు ఇరువైపులా తగినంత స్థలం ఉండటం ఈ ప్రాజెక్టుకు మరింత అనువుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. పిఆర్‌టి సేవలను ఏర్పాటు చేయడానికి గతంలో కొన్ని ప్రధాన మార్గాలు ప్రతిపాదించారు. కాచిగూడ – ఎంజీబీఎస్ – జూపార్కు – ఎయిర్‌పోర్టు, రాయదుర్గ్ మెట్రో స్టేషన్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్, రాయదుర్గ్ మెట్రో స్టేషన్ – నాలెడ్జ్ సిటీ మార్గాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.ఈ మార్గాలు ప్రధానంగా నగరంలోని ఐటీ కారిడార్, వాణిజ్య కేంద్రాలు, రద్దీగా ఉండే ప్రాంతాలను కలుపుతూ లాస్ట్ మైలు అనుసంధానతను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు. పిఆర్‌టి వ్యవస్థ అమలులోకి వస్తే హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని, ప్రయాణ సమయం ఆదా అవుతుందని, నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గిగ్ వర్కర్లకు గుడ్‌న్యూస్.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, వారికి ప్రత్యేక సంక్షేమ నిధి, ప్రమాద, ఆరోగ్య బీమా కల్పించాలని ఆదేశించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో.. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, వారి డేటాను ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ చర్యలు గిగ్ కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రతకు దోహదపడి, తెలంగాణను ఆదర్శంగా నిలుపుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.తెలంగాణ రాష్ట్రంలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి ప్రతిపాదిత గిగ్ వర్కర్ పాలసీపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు గిగ్ కార్మికులతో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను ఆలకించారు. వారికి సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీల అమలు దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది.గిగ్ వర్కర్ల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, వారికి ప్రమాద బీమా , ఆరోగ్య బీమాసౌకర్యాలను కల్పించే విధంగా పాలసీని రూపొందించాలని సూచించారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఆ బోర్డులో ప్రభుత్వ ప్రాతినిధ్యం ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఇది గిగ్ కార్మికుల వివరాలను సులభంగా ట్రాక్ చేయడానికి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది సహాయపడుతుందన్నారు.ఈ చర్యల ద్వారా తెలంగాణలోని గిగ్ వర్కర్లకు ఆర్థిక భద్రతతో పాటు



సామాజిక భద్రత కూడా లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. సర్కార్ నిర్ణయంపై గిగ్ వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా తమకు భద్రత లభిస్తుందని అంటున్నారు. ఇక దేశంలోనే గిగ్ వర్కర్ల సంక్షేమంలో తెలంగాణ ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పాలసీ రూపకల్పన, అమలు గిగ్ కార్మికుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ఆశిద్దాం.

# Relationships and infrastructure programmes

I am an empanelled arbitrator for infrastructure projects. I am also a member of dispute resolution boards in a few such contracts. This is the result of a change in my professional trajectory towards infrastructure almost 27 years ago. My experience as a project person, and now as a conciliator, has made me realise that securing a contract is relatively easier than execution due to ambiguity, inadequate study and interpretation of the contract by both the involved parties, namely the client and the contractor.A third entity by the name of consultant is sometimes introduced in big-size projects with the purpose of ensuring a smooth and timely completion without any conflicts. They too add to the confusion. This is despite a reasonably good document, detailed discussions and clarifications before bidding, and the best intentions and efforts of all the parties to successfully complete and close the contract.I realise that marital relationship is no different. It is a contract without a written document. I understand that many young couples have now started getting into written pre-nuptial agreements. The entire process, whether in projects or in relationships, is similar. In most of the middle-class families, both sets of parents start framing details of requirements and the terms of offer. It is both interesting and simultaneously disappointing to note that the two persons who are going to spend rest of their lives together, even after the parents are gone, do not bother to involve themselves in the exercise, despite being in a better position to do so with education and availability of information on the internet. They need to be more involved. Things are looking up as many youngsters are willing to take charge of their future life. There is a period of courtship, and sometimes even a live-in, to ascertain the suitability of entering into the agreement, or even update or amend the terms of engagement.The responses from the prospective applicants are evaluated. There is a shortlist. The final selection is made after discussions and based on mutually agreed techno-commercial terms. I consciously use the word ‘commercial’. It is a sad reality. A date is finalised for the formal signing of the agreement.Both the parties indulge in a lot of self-congratulatory and joint celebrations through age-old ceremonies before the wedding date. We now encounter two important consultants, one from each side, the priests, who shall administer the terms of the understanding between the bride and the groom through a series of elaborate rituals. It is a different matter that much of these instructions are in a language which now very few understand, least of all the two involved parties, who are lost to the world in the euphoria of the moment. With the wisdom of age, and availability of material on the internet, I can now say that the vows taken at marriage would probably result in happier and long-lasting relationships if the promises are made after a good understanding much before the W-Day. Many do lead a contented life till the end, riding the crests and troughs. However, it is well-nigh impossible to be perfect where human emotions are involved despite best intentions. Couples, at least till my generation, were brought up with the belief that the terms of this bond were divine and life-long, and we mortals did not have the authority to change them. The youngsters do not think so. They would rightly and justifiably terminate a relationship if it does not give them satisfaction and happiness.This does not sit well with the parents and well-meaning relatives. They judge the young through the lens of their values. They would still advise the couple to give it a little more time. This attempt at finding a solution through the efforts of the conciliators, or the dispute members or the arbitrators, may or may not work. The two parties, after having exhausted all other measures for an amicable solution, may engage lawyers to meet in the court of law.This is also the life cycle of infrastructure and other projects. They also go through the same pangs. Contract execution or administration or management is a microcosm of life. Relationships are fragile and ought to be nurtured with clarity and clear understanding of the terms. However, there should be no hesitation to terminate the agreement, without acrimony, if the situation so warrants. Life must keep moving.

# Rethinking What It Means to Be Truly Clean

It is time we understand and redefine cleanliness. Is a glittering street in a fuel-hungry city cleaner than a dusty road in a carbon-neutral village? Can a society be clean if it runs on fossil fuels and emits heavily? These questions challenge us to look beyond the surface When we talk about cleanliness, what usually comes to our minds are spotless homes and litter-free streets. We feel good when the floors shine and the dustbins are empty. But have we ever asked ourselves what cleanliness really means? Is it just about what’s visible to the eye, or is there something far more harmful than dust or litter? Most of us equate cleanliness with what’s visible: what we can see, touch, or smell. In doing so, we may be ignoring a far more crucial aspect.It is often asked why people from South Asia become more conscious about cleanliness when they are abroad. The answer isn’t really about nationality; it has to do with human nature, our tendency to modify our actions in response to external stimuli rather than from an internal understanding.When someone’s conduct is based on outer factors, it reveals that the change is not arising from an inner understanding but an external pressure. A person living in India may litter carelessly. When living overseas, the same person may suddenly become very strict about following rules, not because they have grown genuinely responsible, but because they are afraid of penalties, being watched, or being judged by others. This type of behaviour is unconscious and reactive. As soon as the external pressures go away, the old habits return.It is clear that the problem is not merely cultural or location-based. The real issue lies deeper in the human mind.

**Cleanliness through an economic lens**

We must also view cleanliness through an economic lens. It is unrealistic to expect people to put appearance first when they are fighting for basic necessities like food, shelter, or safety. When survival is at stake, environmental cleanliness isn’t crucial.We rarely see wealthy nations that are visibly unclean or poor nations that look spotless from the outside. This is just an illustration of how economic conditions change priorities.When survival is the top priority, cleanliness becomes a thing of luxury. Only when families achieve economic stability do issues like waste management and community health become real priorities. Economic stability lets people look beyond basic needs and care for communal well-being.Even in India, well-off communities often manage to keep their surroundings as clean as those in developed countries. This proves that the issue is more situational than cultural. What leads to development and cleanliness in one country may not apply to another. A variety of elements, including geography, history, leadership, and external influence, combine to generate material prosperity. Economic wealth makes it easier to focus on keeping the environment clean; poverty makes it difficult to focus on anything beyond day-to-day survival.Reducing the question of cleanliness to race or nationality is unfair. It overlooks the deeper, structural factors.

**The covert violence of progress**

In today’s world, cleanliness is often reduced to appearance. But what happens when appearance hides harm? A modern, high-tech slaughterhouse might look clean, with shiny floors, polished tools, and no blood in sight. But the violence and cruelty inside that slaughterhouse cannot be denied. On the other hand, imagine a small Indian rural hospital. Despite cracked tiles and peeling walls, it fulfils its purpose of healing and care.In this context, cleanliness isn’t just about appearance; it’s also about the impact that an action has on others.Now picture an electric SUV: shiny, quiet, and labelled eco-friendly. But if it’s charging off electricity generated by coal and consuming resources just to carry one person comfortably, is it really any better than what it replaced? In contrast, an old diesel train puffing black smoke, yet transporting 1,000 people efficiently, has a much smaller impact per person. Cleanliness isn’t about shine and glitter, but about how our decisions affect society, nature, and the mind. We must weigh the psychological, social, and environmental costs of our actions.



**The hidden footprint of modern progress**

When societies obsess over a shiny, surface-level version of cleanliness — polished skyscrapers, manicured lawns, sparkling cars — while ignoring massive carbon footprints, water waste, and resource exploitation, they create a much deeper kind of filth. Imagine someone taking four showers a day in a desert country where water is scarce or a lush garden kept alive by thousands of gallons of precious water.All this, while millions of people still lack access to clean drinking water. This superficial version of cleanliness comes at a huge cost. It is essentially violence, not just against nature, but against people, and eventually oneself. And it comes from overconsumption and putting appearance before real sustainability.The World Resources Institute says that if every country consumed like the US, we would need the equivalent of five Earths to sustain that level of consumption. Just because something looks spotless doesn’t make it clean. Cleanliness, in a real sense, means living in a way that is truly sensitive to oneself and the planet.

**Beyond what meets the eye**

It is time we understand and redefine cleanliness. Is a glittering street in a fuel-hungry city cleaner than a dusty road in a carbon-neutral village? Can a society be clean if it runs on fossil fuels and emits heavily? These questions challenge us to look beyond the surface, and should be asked more frequently.Here is the contradiction: the very countries we praise for their “cleanliness” often rank among the worst offenders in harming the environment. For example, according to the Global Carbon Project, the United States, despite its clean streets and strict hygiene standards, accounts for nearly 15 per cent of global carbon dioxide emissions.Meanwhile, a small, messy village may have little to no carbon footprint. Is it the trash scattered on the streets or the invisible fumes that are slowly suffocating our planet?Litter is ugly, no doubt, but it’s the emissions we don’t see that are far more dangerous. If carbon dioxide had a colour, we’d see it swirling everywhere, covering so-called clean cities in a choking haze, as a constant reminder of the damage we cause. Cleanliness can’t just be about how things look. It must reflect how responsibly we walk on the planet. Only then can we honestly claim to be clean.

**Inner cleanliness is true cleanliness**

When our actions come only from fear, the hope for rewards, or social pressure, they lack inner honesty. True cleanliness starts inside us. You’re truly clean only when you have clarity within — when you’re no longer driven by borrowed identities or compulsions picked up from the world.Spirituality, in essence, is just this: to live with inner clarity. Not for show, not to gain favour with some higher power, but to live a truthful life based on self-knowledge.When someone lives with inner understanding, they naturally bring cleanliness externally as well. They leave no clutter — neither in the world nor in the minds they touch. This is what real cleanliness looks like.We need to put aside our preoccupation with appearances and reaffirm our dedication to truth and sensitivity towards the environment.Real cleanliness should guide our lives and relationships. In that light, it is alright to be a little messy on the outside than to appear spotless outside while carrying inner grime.

# Innovation is the key to a healthier nation: A new paradigm for public health


For decades, public health in India and across the globe has largely been the domain of the state — driven by policies, programmes, and top-down interventions. While this approach has enabled major breakthroughs in disease control and population health, taking India's life expectancy from just 35.21 years in 1950 to over 70 years in 2025, the causes of mortality and barriers to good health in New India are very different from those that our public health systems were designed to address.As the domain of public health expands from addressing communicable diseases and infections through vaccination drives to tackling the problems of lifestyle disorders and taking healthcare services to the last mile, a new public health paradigm is emerging — one that is deeply rooted in innovation. This new public health ecosystem, anchored by startups, is bringing together Government bodies, NGOs, research institutions, and communities to co-create solutions that are context-specific and scalable.In this new paradigm, public health challenges are increasingly being met with entrepreneurial energy and scalable tech-driven solutions, not just by trying to scale state capacity by increasing manpower at the grassroots level. Startups across India are stepping in to bridge gaps and make public health service delivery more efficient in key sectors like improving maternal health outcomes, enabling low-cost diagnostics, or deploying AI-powered screening tools for diseases like cancer and tuberculosis. This transformation is being actively supported by platforms like Startup India, India Accelerator, BIRAC, and other venture capital firms that are acting as ecosystem enablers that not only fund but also mentor and scale health innovations tailored to India's unique needs. Technology is proving to be a powerful enabler for improving India's health outcomes. Telemedicine and mobile health platforms are expanding access to care in underserved regions. AI and machine learning are revolutionising early detection and decision support. IoT and wearable devices are enhancing real-time community-level health monitoring. Drones, cold chain tech, and supply-chain innovations are improving last-mile medicine and vaccine delivery. This innovation-driven model doesn't replace Government efforts — it complements and strengthens them to make sure the healthcare needs of over 140 crore citizens of India can be met.In many facets of public health, India has made remarkable strides over the years. It has brought down maternal mortality from 560 in 1990 to 97 per 100,000 live births today. However, the population and geographical spread of India combined with the unique and transforming healthcare needs of individuals necessitates that technology and innovation form the core of India's public health going forward if the rate of progress is to be maintained. Today, the leading causes of death are no longer communicable diseases, they're instead disorders like obesity, diabetes, heart disease, cancers and Alzheimer's. Technological innovations by startups are revolutionising treatments and preventative care in all these areas where disease burden now predominantly lies. A startup called Sunfox Technologies has developed Spandan, a portable ECG device that facilitates early detection of cardiac issues at home or in clinics - and it has already helped over 30,000 users and prevented more than 10,000 heart attacks. Another startup, Fitterfly, focuses on diabetes, obesity, and metabolic health, having managed over 50,000 patients with clinically proven HbA1c reduction of up to 1.8 per cent. BeatO, a digital diabetes management platform, boasts over 1 million users and has processed more than 6 million blood glucose readings, reducing hypoglycaemic events by 52 per cent. Twin Health works on diabetes reversal and metabolic disease management, claiming over 90 per cent success among enrolled users, with deployments in both India and the US. Wellthy Therapeutics addresses diabetes, hypertension, and cardiac health, supporting over 70,000 patients while improving medication adherence by 87 per cent and halving hospitalisation risk.Aindra Systems offers point-of-care diagnostic devices for early detection of cardiac and cancer conditions, performing 5,000+ tests monthly and operating in 100+ healthcare centres in tier-2 and 3 cities.As some startups work on developing technological solutions for these new health challenges of the 21st century, others are working to solve timely diagnostics and skilled care that still continues to be a major challenge in large parts of the country, especially in rural and underserved areas. Startups like Janitri Innovations are piloting AI-powered, wearable maternal and foetal monitoring devices in primary health centres (PHCs), enabling front-line workers to detect complications in real-time, reduce delays in care, and lower out-of-pocket costs for mothers. Another startup, SpotSense, offers ReaDx and ViewDx, compact diagnostic tools that deliver lab-quality results in minutes using just a drop of saliva or blood.These tools screen for neonatal conditions like jaundice, sepsis, and congenital hypothyroidism, as well as maternal health issues such as anaemia, diabetes, and thyroid disorders. Such real-world deployments of technologies to address pressing public health issues demonstrate how innovation can enable informed, timely decisions at the last mile - where conventional systems often fall short.While it is clear that a new paradigm for public health is already taking shape in the country, it isn't without its challenges. The success of this new paradigm requires that startups go beyond innovation for its own sake and become



ethical, embedded partners in systemic change.This starts with startups understanding in depth where the challenges of public health delivery lie, and building solutions to address those challenges rather than trying to integrate technology into areas not in need of a solution. As technology becomes more critical for public health, startups would also require radical transparency in algorithms, ensuring AI tools are explainable and unbiased, particularly for vulnerable populations. Equity must also be built in from the start, with user interfaces designed for low-literacy populations, gender-sensitive features, and offline-first modes for low-resource settings. Innovation in this sector would often mean forgoing the most technologically advanced solution in favour of a combination of low-tech tools with deep-tech backends to augment, not replace, frontline workers. Startups must also build contextual intelligence, recognising that health data means different things across regions and communities — something best achieved by co-designing with local health workers and social scientists. Participatory business models that empower ASHAs or enable community ownership can increase engagement and trust. Innovations should align with existing public systems, integrating with Government processes and local community practices instead of aiming for radical disruptions that might never materialise. Finally, startups must also plan for ethical exit strategies, ensuring continuity of service and costs by integrations into existing systems once pilots end. This depth of integrity and alignment is what new public health truly needs from entrepreneurs.


# Arrest Warrants Against Taliban Leaders

In a landmark move for global gender justice, systemic persecution of Afghan women under Taliban rule is now formally recognised as a crime against humanity In a recent measure aimed at achieving the ends of international criminal justice, the International Criminal Court (ICC) has issued arrest warrants against two senior leaders of the Taliban — Haibatullah Akhundzada, Supreme Leader of the Taliban, and Abdul Hakim Haqqani, Chief Justice of the Taliban — for crimes against humanity, including gender-based persecution. This move is being seen not just as a significant step towards accountability for the regime's brutal actions since its return to power in August 2021, but also as a powerful affirmation of gender justice on the global stage against the crime of gender persecution.The issuance of warrants has drawn the attention of the world community towards crimes against girls and women ever since the Taliban came to power in Afghanistan in August 2021 that have continued up till the beginning of 2025. The ICC's public statement stated that "there are reasonable grounds to believe that Mr Haibatullah Akhundzada and Mr Abdul Hakim Haqqani have committed the crime against humanity of persecution, under Article 7(1)(h) of the Rome Statute, on gender grounds, against girls, women and other persons non-conforming with the Taliban's policy on gender, gender identity or expression; and on political grounds against persons perceived as allies of girls and women". As per Article 7(1) of the Rome Statute, "crime against humanity" means any of the acts listed in the same article — such as murder, torture, and persecution — when committed as part of a widespread or systematic attack directed against any civilian population, with knowledge of the attack. Clause (h) of Article 7(1) includes,



in crimes against humanity, persecution against any identifiable group or collectivity on political, racial, national, ethnic, cultural, religious, gender, or other grounds that are universally recognised as impermissible under international law.Further, persecution is defined in Article 7(2)(g) as "the intentional and severe deprivation of fundamental rights contrary to international law by reason of the identity of the group or collectivity", when such persecution has been committed in connection with another act as mentioned under different clauses of Article 7(1). Regarding the criminal liability for such acts, the Rome Statute provides that a person shall be criminally responsible and liable for punishment for a crime within the jurisdiction of the Court if that person: (a) Commits such a crime, whether as an individual, jointly with another, or through another person, regardless of whether that other person is criminally responsible; (b) Orders, solicits, or induces the commission of such a crime which in fact occurs or is attempted; (c) For the purpose of facilitating the commission of such a crime, aids, abets or otherwise assists in its commission or its attempted commission, including providing the means for its commission; (d) In any other way contributes to the commission or attempted commission of such a crime by a group of persons acting with a common purpose.The statement issued by the ICC stated that "the Taliban severely deprived, through decrees and edicts, girls and women of the rights to education, privacy and family life and the freedoms of movement, expression, thought, conscience and religion", and targeted others because of their expressions of sexuality and/or gender identity. The statement also refers to the persecution, on political grounds, of "allies of girls or women".The ICC's action is perhaps the first such development in which provisions against gender-based persecution under the Rome Statute have been invoked in the case of systemic oppression of women and girls in a non-conflict situation. The charges against the Afghan leaders are serious in nature and include imprisonment, enforced disappearance, torture, and persecution — committed as part of a widespread and systematic attack on the female population of Afghanistan. It is alleged that since coming to power, the Taliban has denied even basic human rights to Afghan women and girls.The Taliban has imposed restrictions on girls from acquiring education at secondary and higher levels, prohibited them from taking jobs, banned their entry into public spaces such as parks and gyms, and created conditions virtually amounting to gender apartheid — all as part of a state policy to vanish women from public life. The ICC's arrest warrants are a clear acknowledgement that violence against women in Afghanistan is criminal in nature rather than being just cultural or political.Gender justice requires that crimes that victimise individuals based on their gender identity be recognised, prosecuted, and punished. It is evident that Afghan women have been facing structural violence for long, which, ironically, received almost apathy and ignorance from the international community. However, the recent issuance of arrest warrants indicates that the international legal order treats gender-based persecution as a core concern and not merely a secondary issue, and reaffirms the right to dignity, equality, and justice of Afghan girls and women. Though the ICC's warrants carry substantial legal importance and send a strong message across, they also face certain practical challenges. As Afghanistan is not a State Party to the Rome Statute (though the charge covers crimes committed during the period when Afghanistan was a member), the enforcement of the arrest warrants will be dependent on international pressure, diplomatic isolation, and Afghanistan's internal political equations. Although the purpose of warrants will be truly served when the accused either surrender or are arrested, the decision sends a strong message to other regimes and non-state actors that systemic, state-sponsored gender-based oppression will not be tolerated. It sets a precedent that could be used in other contexts — including violent suppression of women protestors in civilian situations or gender-based crimes in conflict zones. It also highlights the growing recognition of gender-based crimes in international criminal jurisprudence.From the acknowledgement of rape as a weapon of war to the prosecution of forced marriage and sexual slavery in armed conflict, gender is no longer an overlooked dimension in assessing atrocities. The ICC's arrest warrants against Taliban leaders are a milestone in the global pursuit of gender justice. They represent a refusal to normalise the erasure and subjugation of women and girls and a bold assertion that gender-based crimes are crimes against humanity. While justice may be delayed, it is no longer denied and the voices of Afghan women are finally echoing in the halls of international law.








## వింబుల్డన్‌కు వెళ్లి, టీమిండియాను పట్టించుకోని కోహ్లీ.. ఇదే కారణమా?



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ గత జూన్ 20న ప్రారంభమై కొనసాగుతోంది. టెస్టు జట్టు నుంచి రిటైర్ అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ విశ్రాంతి తీసుకుంటుండగా.. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత జట్టు ఈ సిరీస్‌లో బరిలోకి దిగింది. విదేశీ సిరీస్‌లకు కుటుంబ సభ్యులు ఎక్కువ రోజులు రాకూడదనే కఠినమైన నిబంధనల వల్లే విరాట్ కోహ్లీ టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అయ్యాడని వార్తలు వచ్చాయి.అంతే కాకుండా భారత టెస్ట్ జట్టును పూర్తిగా యువ ఆటగాళ్లతో నిర్మించే ప్రయత్నంలో గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. దీని వల్ల ఆయన కల్పించిన ఒత్తిడి వల్లే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తప్పుకున్నారని కూడా చెబుతున్నారు. దీని వల్లే విరాట్ కోహ్లీ టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకున్నారని ఊహాగానాలు వినిపించాయి. ప్రస్తుతం విరాట్ కోహ్లీ తన విశ్రాంతి సమయాన్ని కుటుంబంతో కలిసి ఇంగ్లాండ్‌లో గడుపుతున్నారు.ఐపీఎల్ టోర్నీ ముగిసిన వెంటనే ఇంగ్లాండ్‌కు వచ్చిన విరాట్ కోహ్లీ లండన్‌లోని తన ఇంట్లో ఉంటున్నారు. ఈ సందర్భంలో భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వచ్చినప్పుడు విరాట్ కోహ్లీ నేరుగా మైదానానికి వచ్చి మ్యాచ్‌ను చూస్తారని ఆశించారు. ముఖ్యంగా లండన్‌లో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌ను విరాట్ కోహ్లీ మైదానానికి వచ్చి చూడటమే కాకుండా భారత జట్టు ఆటగాళ్లకు కొన్ని సలహాలు కూడా ఇస్తారని ఆశించారు.కానీ విరాట్ కోహ్లీ భారత జట్టు వైపు కనీసం చూడనైనా లేదు. అంతే కాకుండా మైదానానికి కూడా రాలేదు. అయితే అదే సమయంలో లండన్‌లో జరిగిన వింబుల్డన్ టెన్నిస్ సిరీస్‌ను విరాట్ కోహ్లీ నేరుగా చూశారు. దీన్ని ప్రస్తావిస్తూ అభిమానులు, టెన్నిస్ మ్యాచ్‌కు వెళ్లిన విరాట్ కోహ్లీ ఎందుకు క్రికెట్ వైపు తిరగలేదని ప్రశ్నించారు. గంభీర్‌పై ఉన్న కోపం వల్లే విరాట్ కోహ్లీ భారత జట్టు ఆడే మ్యాచ్‌లను చూడలేదని కూడా అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## చెస్ మహిళల ప్రపంచకప్.. సెమీస్‌లోకి దివ్య దేశ్‌ముఖ్



భారత్ నుంచి ఉద్భవిస్తున్న ప్రముఖ అంతర్జాతీయ మాస్టర్లలో ఒకరైన దివ్య దేశ్‌ముఖ్.. తనకంటే మెరుగైన ర్యాంకింగ్ ఉన్న తన సహచరిణి డి. హారికను టైబ్రేక్‌లో 2-0 తేడాతో ఓడించి ఇక్కడ జరుగుతున్న ఫిడే మహిళల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్ సెమీ-ఫైనల్‌లోకి ప్రవేశించింది. క్లాసికల్ గేమ్ రెండుసార్లు డ్రా అయిన తర్వాత.. ర్యాపిడ్ టైబ్రేక్‌లో హారికపై ఒత్తిడి పెరిగింది. దివ్య దృఢ నిశ్చయంతో మొదటి గేమ్ గెలిచింది. ఇది హారికపై తీవ్రమైన ఒత్తిడిని సృష్టించింది.దివ్య ఆ తర్వాత రెండో గేమ్ కూడా గెలిచి మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకుంది. హారిక గతంలో మూడు వేర్వేరు సందర్భాలలో ఇదే తరహా ఫార్మాట్‌లో సెమీ-ఫైనలిస్ట్‌గా నిలిచింది. హంపి, ఇప్పుడు దివ్య మహిళల ప్రపంచకప్ సెమీ-ఫైనల్‌లోకి ప్రవేశించిన ఇద్దరు భారతీయులుగా నిలిచారు. ఈ పోటీ కొత్త ప్రపంచ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగం. దీని అర్థం వచ్చే ఏడాది జరిగే మహిళల టోర్నమెంట్‌లో ఒక భారతీయ క్రీడాకారిణికి ప్రవేశం ఖాయమైంది.మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో చైనాకు చెందిన జూ వెన్‌జున్‌తో ఎవరు పోటీ పడతారో నిర్ణయిస్తుంది. దశాబ్దానికి పైగా అత్యధిక ర్యాంకింగ్ ఉన్న భారతీయ క్రీడాకారిణి కోనేరు హంపి తన కెరీర్‌లో మొదటిసారిగా చివరి నాలుగులో నిలిచింది. దివ్య ఆమెతో సెమీ-ఫైనలిస్ట్‌గా చేరడం భారత మహిళల చెస్‌లో ఒక కీలక మార్పును సూచిస్తుంది. నేడు జరిగే తొలి సెమీ-ఫైనల్‌లో హంపి అగ్రశ్రేణి చైనాకు చెందిన లీ టింగ్జీతో తలపడనుంది. కాగా దివ్య మాజీ మహిళల ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన టాన్ ఝోంగీతో తలపడుతారు. భారత్ నుంచి ఇద్దరు ప్లేయర్లు సెమీఫైనల్ చేరుకోవడంతో ఒక పతకం ఖాయమైంది. అంతే కాకుండా వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నమెంట్ కు కూడా భారత్ కు ఒక బెర్త్ ఖరారైంది.దివ్య దేశ్‌ముఖ్ ఒక వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో దివ్య తన దేశానికే చెందిన డి. హారికను టైబ్రేక్‌లో ఓడించిన తర్వాత తన భావోద్వేగాలను నియంత్రించుకోలేక ఏడ్చేసింది. ఆమె కళ్ళల్లో నీళ్లు నిండిపోయాయి.

## నా కోరిక కోసం ఆ పనులు అస్సలు చేయను

కొంతమంది హీరోయిన్లు సినిమా కోసం ఏం చేయడానికైనా సై అంటారు. కానీ కొందరు మాత్రం ఎలాంటి పాత్రలు చేయాలి? ఎంతవరకు గ్లామర్ రోల్స్ చేయొచ్చు? ఎక్స్‌పోజింగ్ ఎంత వరకు చేయొచ్చనే విషయంలో చాలా క్లారిటీగా ఉంటారు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కూడా తన పాత్ర విషయంలో, ఎక్స్‌పోజింగ్ విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయంటున్నారు.ఎవరు చెప్పినా, ఎంత ప్రెజర్ ఉన్నా తాను చేయని పనులు కొన్ని ఉన్నాయని నిధి అగర్వాల్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తోన్న వీరమల్లు జులై 24న రిలీజ్ కానుండగా, చిత్ర ప్రమోషన్స్ లో నిధి అగర్వాల్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు.ఈ సినిమా కోసం ఐదేళ్ల పాటూ కష్టపడిన నిధి అగర్వాల్ వీరమల్లులో పంచమి పాత్ర కోసం భరత నాట్యం, గుర్రపు స్వారీలో స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. సినిమాలోకి కీలక సన్నివేశం భరతనాట్యం నేపథ్యంలో ఉంటుందని, వీరమల్లులో తన క్యారెక్టర్‌కు ఎవరూ ఊహించని ట్విస్ట్ కూడా ఉందని చెప్పిన నిధి, తనకు మాస్ హీరోయిన్ అవాలని కోరికగా ఉందని తెలిపారు.మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్ లాక్, ఇంటిమేట్ సీన్స్ చేయాల్సి ఉంటుంది కదా అని యాంకర్ అడగ్గా, దానికి నిధి చాలా సింపుల్ గా, స్ట్రాంగ్ గా సమాధానమిచ్చారు. అలాంటివన్నీ తాను చేయనని, తన లిమిట్స్ తనకు తెలుసుని, తన పేరెంట్స్ తో కలిసి చూడలేని సీన్స్ లో తాను నటించనని, అలాంటి సీన్స్ చేయకపోయినా మాస్ హీరోయిన్ అవొచ్చని, మంచి కథలను ఎంచుకుని కష్టపడి పని చేయడానికి ప్రయత్నిస్తానని నిధి పేర్కొన్నారు.



## ఈ మూవీ మీదే ఫుల్ ఫోకస్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈమధ్య వరుస ఫ్లాపుల వల్ల కెరీర్ లో చాలా వెనకపడ్డాడు. రొటీన్ రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు అందరు చేస్తారు తను కాస్త కొత్తగా ఏదైనా ప్రయోగం చేద్దామనే కంచె నుంచి కొత్త కథలతో వస్తున్నాడు వరుణ్ తేజ్. కానీ అతని బ్యాడ్ లక్కేమో కానీ సినిమాలు మాత్రం ఏవి ఆశించిన స్థాయి ఫలితాలు ఇవ్వట్లేదు. ఐతే వరుణ్ తేజ్ ప్రస్తుతం తన 15వ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాను మేర్లపాక గాంధి డైరెక్ట్ చేస్తున్నాడు.యువి క్రియేషన్స్ బ్యానర్, ఫస్ట్ ఫ్రేం ఎంటర్టైన్మెంట్ కలిసి ఈ సినిమా నిర్మిస్తున్నారు. హర్రర్ కామెడీ నేపథ్యంతో ఈ సినిమా వస్తుంది. సినిమాలో అశోకవనంలో అర్జున కళ్యాణం హీరోయిన్ రితిక హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. ఇప్పటికే షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా మొదలయ్యాయి. థమన్ మ్యూజిక్ తో ఈ సినిమాకు స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుందని తెలుస్తుంది.వరుణ్ తేజ్ ఈ సినిమా మీదే చాలా హోప్స్ పెట్టుకున్నాడు. ఎందుకంటే వరుస ఫ్లాపులతో కెరీర్ లో నెక్స్ట్ ఎలాంటి సినిమా చేయాలి అన్న సందిగ్ధంలో మేర్లపాక గాంధి ఈ కథ చెప్పాడు. హర్రర్ కామెడీతో వస్తున్న ఈ సినిమాలో కమెడియన్ సత్యకు కూడా మంచి రోల్ వచ్చిందని తెలుస్తుంది.ఈ సినిమాకు ఇంకా టైటిల్ పెట్టలేదు. ఐతే సోషల్ మీదియాలో మాత్రం ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపిస్తున్నాయి. వరుణ్ తేజ్ ఈ సినిమా పూర్తయ్యే వరకు ప్రమోషనల్ కంటెంట్ దాచి ఉంచాలని చూస్తున్నాడట. సినిమా పూర్తయ్యాక ప్రమోషన్స్ కి మంచి ప్లానింగ్ చేద్దామని అనుకుంటున్నారట. ఈమధ్య సినిమాలు ప్రమోషన్స్ బాగా చేస్తేనే ఆడియన్స్ కు రీచ్ అవుతున్నాయి. అందుకే వరుణ్ తేజ్, మేర్లపాక గాంధి సినిమాలకు కూడా అదే పంథా ఫాలో అవ్వాలని చూస్తున్నారు.ఐతే ఈ సినిమా పూర్తయ్యే వరకు వరుణ్ తేజ్ నెక్స్ట్ సినిమా ఏంటన్నది కూడా ఫిక్స్ చేయరని తెలుస్తుంది. పూర్తిగా ఈ మూవీ మీదే ఫుల్ ఫోకస్ పెడుతున్నాడట. ఐతే వరుణ్ తేజ్ తో నెక్స్ట్ ఎవరి డైరెక్షన్ లో చేస్తాడన్న ఊహాగానాలు కూడా రావట్లేదు. మరి వరుణ్ తేజ్ ఈ ఇండో కొరియన్ హర్రర్ మూవీ ఎలాంటి హడావిడి చేస్తుందో చూడాలి.

## ఈ వయసులోనూ ఇంతందమా..!

సినిమాలు చూసేవారికి శైలజ ప్రియ పరిచయమే. ఎన్నో సినిమాల్లో అక్కగా, వదినగా, పిన్నిగా, అమ్మగా నటించి తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించారు ప్రియ. 1997లో వెండితెరకు పరిచమైన శైలజ ప్రియ ఆ తర్వాత సినిమాలు, సీరియల్స్ లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రియ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటారు.ప్రియ అందానికి ఫిదా అవని వారుండరు. దానికి తోడు ఆమె ఎంతో మంచి నటి కూడా. అందుకే ఆమె ఎప్పుడూ చేతి నిండా అవకాశాలతో బిజీగా ఉంటారు. కేవలం ప్రియ యాక్టింగ్‌కే కాకుండా, ఆమె అందానికి కూడా ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. ప్రస్తుతం ఆమె వయసు 47. ఈ వయసులో కూడా ప్రియ చాలా అందంగా, హీరోయిన్ కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నారు.తాజాగా ప్రియ వెకేషన్ కు వెళ్లి దానికి సంబంధించిన కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ ఫోటోల్లో ప్రియ మరింత అందంగా కనిపిస్తున్నారు. మామూలుగా ప్రియ కాస్త బొద్దుగానే ఉంటారు. ఆమె హైట్ కు తగ్గ పర్సనాలిటీతో ఉండే ప్రియ రీసెంట్ గా షేర్ చేసిన ఫోటోల్లో చాలా స్లిమ్ గా మారినట్టు కనిపించారు. స్లిమ్ గా అవడమే కాకుండా ప్రియ ఈ ఫోటోల్లో మరింత అందంగా కూడా కనిపించారు.ఈ ఫోటోలను చూసి వయసు కేవలం నెంబర్ మాత్రమే అని ప్రూవ్ చేశారంటూ కామెంట్స్ చేస్తూ, ఆమె షేర్ చేసిన న్యూ లుక్ కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సినిమాలు, సీరియల్స్ ద్వారా మంచి క్రేజ్ అందుకున్న ప్రియ, బిగ్ బాస్ తెలుగు సీజన్5 లో కనిపించి అందరినీ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ఈ వయసులో ప్రియ ఇంత స్లిమ్ గా మారడాన్ని చూసి అందరూ షాకవుతున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM